నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,29 మే 2024

చిన్న వెంకన్నకు బంగారం కిరీటం బహుకరణ

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న వెంకన్న స్వామివారికి స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త, లైన్స్ క్లబ్ అధ్యక్షులు మొగతడకల శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ఉదయం ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి 139 గ్రాముల 900 మిల్లీగ్రాములు బంగారం చిన్న కిరీటం (నమిషి)ని కానుక రూపంలో అందజేశారు. ఆలయ అధికారులు దాతకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దాతకు ఆలయ ఈవో వేంద్ర త్రినాథరావు ఆలయ సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు

- సుమారు 1000 మంది సిబ్బంది నియామకం
- పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు,మేజర్న్యూస్: ఎన్నికలఓట్లకౌంటింగ్‌కు సంబంధించి ఏర్పాట్లను రెండు రోజుల్లో పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. స్థానిక సర్ సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల కౌంటింగ్ ఏర్పాట్లను మంగళవారం జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి,జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి,డిఆర్ఓ డి.పుష్పమణి తో కలిసి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. కౌంటింగ్ హాలులో కౌంటింగ్ సిబ్బందికి ఓట్ల లెక్కింపునకు సౌకర్యవంతంగా సీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల ఏజెంట్లు కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. కౌంటింగ్ హాలులో ప్రతీ రౌండ్‌కు ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయి అనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రదర్శించేందుకు వీలుగా బోర్డులు ఏర్పాటు

చేయాలన్నారు. ప్రతీ నియోజకవర్గ కౌంటింగ్ హాలులో అసెంబ్లీ ఓట్లు లెక్కించేందుకు,ఆ నియోజకవర్గంలో పార్లమెంట్ అభ్యర్థికి వచ్చిన ఓట్లు లెక్కించేందుకు వీలుగా విడివిడిగా టేబుల్స్ ఏర్పాటుచేయాలన్నారు. కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారులు ఎం.ముక్కంటి, కె.భాస్కర్, ఏలూరు మునిసిపల్ కమీషనర్ ఎస్. వెంకటకృష్ణ, సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి. లక్ష్మీనారాయణ, పోలీసు అధికారులు, పాల్గొన్నారు.

అభ్యర్థులు,ఏజెంట్‌ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన

- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్

భీమవరం,మేజర్ న్యూస్: ఈవిఎమ్, పోస్టల్ బ్యాలెట్, ఈటిపిబిఎస్ ద్వారా పాలైన ఓట్లు లెక్కింపు కోసం పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు, ఆమేరకు సంభందిత అధికారులు, సిబ్బంది విధులపై దిశా నిర్దేశనం చేయటం జరిగిందని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక విష్ణు కళాశాల ఆవరణలో కౌంటింగ్ కేంద్రాలు, టేబుల్స్ ఏర్పాటు, స్ట్రాంగ్ రూమ్‌లను పోటీలో ఉన్న అభ్యర్థులు,ఏజెంట్లుతో కలిసి క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024 కోసం పోలైన ఓట్ల లెక్కింపు ఒక నిర్దిష్టమైన కార్యచరణ, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు నిర్వహించడం జరుగుతుందని తెలియచేసారు. జూన్ 4 వ తేదీ పార్లమెంటు, అసెంబ్లి నియోజక వర్గాల పరిధిలో పోటిలో నిలిచిన అభ్యర్థులకు కౌంటింగ్ కోసం ముందస్తు ఏర్పాట్ల ప్రక్రియ పూర్తి అయినట్లు తెలిపారు. అసెంబ్లి, పార్లమెంటు సిగ్మెంట్ లకీ 14 చొప్పున, పరిశీలకులకి, పోస్టల్,ఈటిపిబిఎస్‌ల కోసం టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్

పరిశీలకు కోసం ఒక టేబుల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పార్లమెంటు నియోజక వర్గాల పరిధిలో పోలైన పోస్టల్ బ్యాలెట్ ఓట్లను, ఈటిపిబిఎస్ ఓట్లను విష్ణు కళాశాల లైబ్రరీ హాల్లో లెక్కించనునట్లు తెలిపారు. చివరిగా ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి ప్రవీణ్ ఆదిత్యతో కలిసి జిల్లా కలెక్టరు స్వయంగా పరిశీలించారు.

కవ్వింపు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

- అమల్లో 144 సెక్షన్,పోలీస్ 30 యాక్ట్ : సిఐ రామకృష్ణ

అగిరిపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రసమైన అగిరిపల్లి బస్టాండ్ ఆవరణలో పెదకొట్టయం సెంట్రలో నూజివీడు రూరల్ సిఐ కే.రామకృష్ణ సారథ్యంలో మంగళవారం స్థానిక ఆటో డ్రైవరులతో, ప్రజలతో జూన్ 4వ తేది ఎన్నికల లెక్కింపు సందర్భంగా నివారణ చర్యల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పోలీసు వారికి సహకరించిన మండలంలోని ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జూన్ 4వ తేదీ ఎన్నికల ఫలితాలు వెలువడే నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీలకు ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున 144 సెక్షన్ పోలీస్ 30 యాక్ట్ అమల్లో ఉందని,కాబట్టి ఎటువంటి సభలు సమావేశాలు విజయోత్స ర్యాలీలకు అనుమతులు లేవని సూచించారు.
కాదు కూడదని హద్దు మీరితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, హెచ్చరించారు. మండలంలోని ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని కోరారు. అనంతరం ఎస్సై బి సురేంద్ర కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత సోషల్ మీడియా గ్రూపులతో పాటు, వివిధ సామాజిక మాధ్యమాలపై పోలీస్ నిఘా ఉంటుందన్నారు. రెచ్చగొట్టే పోస్టులు పెట్టవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ బి టి నాయక్,పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నిరంతర నిఘా పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూమ్‌లు

- జిల్లా ఎస్పీతో కలిసి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఏలూరు,మేజర్ న్యూస్: ఎన్నికలు ముగియగానే ఈవిఎంలను అత్యంత భద్రతా ఏర్పాట్లతో స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచి నిరంతర నిఘాలో ఉంచడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. మంగళవారం స్థానిక సర్.సి.ఆర్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి,జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ లకు ఏర్పాటు చేసిన సీళ్లను పరిశీలించి సంబంధిత రిజిస్టర్లలో వారు సంతకం చేశారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద మూడంచెల భద్రతా, సిసి కెమేరాల నిఘాలో ఉంచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతను జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి అధికారులతో పరిశీలించి సందర్శకుల రిజిస్టర్‌లో సంతకం చేశారు. కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారులు ఎం.ముక్కంటి, కె.భాస్కర్,ఏలూరు మునిసిపల్ కమీషనర్ ఎస్. వెంకటకృష్ణ, సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి. లక్ష్మీనారాయణ, పోలీసు అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా దేశాలమ్మ జాతర

పాలకొల్లు,మేజర్ న్యూస్: స్థానిక లాకుల వద్ద దేశాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు ఘనంగా నిర్వ హించారు, ఈ కార్యక్రమానికి వేలాది భక్తులు అమ్మవారిని దర్శించుకుని

అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు తిలకించడానికి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఓట్ల లెక్కింపునకు సహకరించాలి

- పోటీ చేసిన అభ్యర్థులకు,ఏజెంట్లకు కలెక్టర్ సూచన

భీమవరం,మేజర్ న్యూస్: జూన్ నెల 4వ తేదీన నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు అన్ని విధాలా సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కోరారు. మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి నగరంలోని ఆనంద ఇన్ సమావేశ మందిరం నందు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ఏజెంట్లతో ఓట్ల లెక్కింపు ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ మాట్లాడుతూ జూన్ 4 వ తేదీన విష్ణు కాలేజీలో ఆచంట,పాలకొల్లు, నరసాపురం, తణుకు నియోజవర్గాలకు, ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో భీమవరం,ఉండి, తాడేపల్లిగూడెం నియోజకవర్గాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. నరసాపురం పార్లమెంటరీ నియోజక వర్గానికి సంబంధించిన మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని, 7శాసనసభ నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతుందన్నారు. అనంతరం సుమారు 8.30 గంటల నుండి 7 నియోజకవర్గాల కౌంటింగ్ హాళ్లలో ఈవీఎంల ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అజిత వేజెండ్ల మాట్లాడుతూ పోటీ చేస్తున్న అభ్యర్థులు వారి ప్రతినిధులు వారి అనుచరులకు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎలాంటి గొడవలు గాని దౌర్జన్యాలు హింసకు పాల్పడే విధంగా గాని చేయరాదని వీడియో సందేశం పంపాలన్నారు. గెలిచిన తర్వాత ఊరేగింపులకు గాని,డీజేలు లౌడ్ స్పీకర్లకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టంచేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె. ఉదయభాస్కర రావు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

టి,నర్సాపురం టిడిపిలో మరోసారి బహిర్గతమైన వర్గ పోరు?

- రెండు చోట్ల విడివిడిగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు
- లోలోపల కుమిలిపోతున్న పార్టీ క్యాడర్

టి.నర్సాపురం,మేజర్న్యూస్: టి.నర్సాపురం మండల కేంద్రంలో మంగళవారం టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత నందమూరి తారకరామారావు101 జయంతి వేడుకలు ఘనంగాజరిగాయి. అయితేఎన్టీఆర్‌కుఘననివాళులర్పించే కార్యక్రమాలు నాయకులు విడివిడిగా నిర్వహించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. గత ఏడు సంవత్సరాలుగా ఈవర్గపోరు కొనసాగుతూనే ఉంది. ఈ మధ్యకాలంలో అందరూ కలిసి పని చేశారు అనితెలుగుదేశంపార్టీక్యాడర్ అనుకుంటున్న తరుణంలో ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో ఎవరికి వారే నిర్వహించడం చూస్తుంటే తెలుగుదేశం పార్టీ కంచుకోటగా ఉన్న టి.నరసాపురానికి ఏమైంది అసలు అని తెలుగుదేశం పార్టీ అభిమానులు లోపల కుమిలిపోతున్నారు. వీరు చేసే పనులు తెలుగుదేశం పార్టీ అభిమానులు అందరినీ కించిపరిచే విధంగా ఉన్నాయంటూ బహిరంగగానే చెప్పుకుంటున్నారు. – ఎన్‌టిఆర్ విగ్రహం ఏది ? –ఇంత అభిమానం వీరికి నిజంగా ఉంటే ఇప్పటివరకు మండల హెడ్ క్వార్టర్ లో ఎన్టీఆర్ విగ్రహం ఏది? అని పలువురు ఆవేశంగా మీడియాకు తెలిపారు. టి.నర్సాపురం సెంటర్లో అంబేద్కర్, డా.వైఎస్ఆర్,గాంధీ,ఇందిరా గాంధీ తదితర నాయకుల విగ్రహాలు ఉన్నాయి. కాని పలు సార్లు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికి ఎన్‌టిఆర్ విగ్రహంఏర్పాటుచేయాలనేఅలోచన నాయకు లకు ఇంత వరకు రాలేదని ఒక కార్యకర్త ఆవేదన వ్యక్తం చేశారు. కాగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నాయుడు రామకృష్ణ గౌడ్ ప్రధాన సెంటర్లో చింతలపూడి నుంచి జంగారెడ్డిగూడెం వెళ్లే రహదారికి కుడిభాగాన చేస్తే అదే రహదారికి ఎడమ భాగాన మాజీ సర్పంచ్ జోను సోంబాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ విధంగా ఒకే కార్యక్రమం రెండు చోట్ల జరగడంతో ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించినట్టా? ఆయన ఆత్మను క్షోభ పెట్టినట్లా ? అని పలువురు కార్యకర్తలు వాపోవడం గమనార్హం.

రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన సీతాదేవి

-కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు

ముదినేపల్లి,మేజర్ న్యూస్ : రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన సీతాదేవి చిరస్మరణీయులని కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పేర్కొన్నారు. మాజీమంత్రి ప్రస్తుత కృష్ణ మిల్క్ యూనియన్ బోర్డు డైరెక్టర్ యెర్నేని సీతాదేవి మరణవార్త ఎంతో దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఆయన మిల్క్ యూనియన్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర్ బాబు,పాలకవర్గ సభ్యులు సీతాదేవి భౌతికకాయానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా చైర్మన్ ఆంజనేయులు ఆమె

కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాలకవర్గ సభ్యులు , ట్రస్ట్ సభ్యులు , అధికారులు , వివిధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్ చేయించుకున్న మహిళకు సహాయం

పాలకొల్లు,మేజర్ న్యూస్: పాలకొల్లు పట్టణంలో బెత్లహెమ్ పేటకు చెందిన సనమండ్ర చంద్ర లీల అనే మహిళ కంటి ఆపరేషన్ చేయించుకున్న సందర్భంగా ఆమెను న్యాయవాది వైఎస్ఆర్ సీపీ మహిళా విభాగం స్టేట్ జాయింట్ సెక్రెటరీ కర్రా జయ సరిత పరామర్శించారు. ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

- పేదలు,దివ్యాంగులకు పలు సేవా కార్యక్రమాలు

పాలకొల్లు,మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు జయంతి వేడుకలను పాలకొల్లులో మంగళవారం ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలు, మహిళలు, దివ్యాంగులకు పలు సేవా కార్యక్రమాలు జరిపారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, టిడిపి ముఖ్య నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచారు. పేదలు, మహిళలు, దివ్యాంగులకు 10 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు,చీరలు, దుస్తులు, పండ్లు, బిస్కెట్ ప్యాకెట్, రొట్టె ప్యాకెట్ వంటివి అందజేశారు. ఎమ్మెల్యే స్వగ్రామం ఆగర్తి పాలెం లోను పేదలు మహిళలు దివ్యాంగులకు బియ్యం, నిత్యవసర సరుకులు, చీర దుస్తులు,పండ్లు అందజేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినధర్మారావు ఫౌండేషన్ చైర్మన్, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడును పలువురు కొనియాడారు. మాజీ ఎమ్మెల్సీరామమోహన్ మాట్లాడుతూ తెలుగు ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయులు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్నేన గౌర్నాయుడు, వల్లభు శ్రీనివాస్, బోనం మునసబు, మీసాల రాము, మహమ్మద్ జానీ, అల్లం తాతజీ, మల్లంపల్లి ఫకీర్ బాబు, మామిడిశెట్టి పెద్దిరాజు, ఆరిమిల్లి చిన్ని, సీతారామాంజనేయులు, మాతా రత్న రాజు,బొప్పన రాంబాబు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పాలవలస తులసి రావు, యర్రమిల్లి వెంకట్రావు, కుక్కల సత్యనారాయణ, దేవారపు దొరబాబు, గుబ్బల శ్రీరామ్, కోడి విజయ్ భాస్కర్, పాముల రజని, అందె కోటి వీరభద్రం,ఇంటి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

మాధురి కాలేజ్ సంస్థ ద్వారా బాలికలకు నూతన కళాశాల

భీమడోలు,మేజర్ న్యూస్ : బాలికా విద్యాభివృద్ధికి మాంటిస్సోరి విద్యాసంస్థల. అధినేత కె ప్రేమ కుమార్ చేస్తున్న కృషి అభినందనీయమని ప్రముఖ రాజకీయ నాయకులు గన్ని వీరాంజనేయులు అన్నారు. విద్యాసంస్థ ఆధ్వర్యంలో భీమడోలులో బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శ్రీ మాధురి జూనియర్ కళాశాలను ఆయన మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత భీమడోలు తో పాటు తమ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కొనసాగుతున్న కళాశాలలు, వాటి ద్వారా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాలకు చెందిన పలువురు అధ్యాపకులు, సిబ్బందితోపాటు పలువురు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

స్టాక్ పాయింట్ సందర్శించిన విద్యా సంచాలకులు

భీమడోలు,మేజర్ న్యూస్: పాఠశాలలు పునః ప్రారంభమయ్యే సమయానికి విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాల అందజేసేందుకు తగు ప్రణాళికలను రూపొందించుకోవాలని విద్యాశాఖ కాకినాడ ప్రాంతీయ విద్యా సంచాలకులు జి.నాగమణి కోరారు. భీమడోలు హైస్కూల్లో ఏర్పాటు చేసిన మండల విద్యా కానుకల స్టాక్ పాయింట్ ను మంగళవారం సాయంత్రం ఆమె తనిఖీ చేశారు. వివిధ అంశాలను పరిశీలించారు.విద్యా కానుకల మండల టీం ఇన్చార్జి,మండల విద్యాధికారి భాస్కర్ కుమార్ మాట్లాడుతూ,ఇంతవరకు మండల పరిధిలో గల 8,9,10 వ తరగతుల పాఠ్యపుస్తకాలలో ఫిజికల్ సైన్స్ పాఠ్య పుస్తకాలు మినహా ఇతర పుస్తకాలు చేరాయని తెలిపారు .ఒకటి రెండవ తరగతుల పాఠ్య పుస్తకాలు వచ్చాయని, మూడు ,నాలుగు తరగతుల పుస్తకాలు రావాల్సి ఉందని ప్రాంతీయ విద్యా సంచాలకులు దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో సిఆర్పి లు శర్మ, రాధాకృష్ణ ,రమణ పాల్గొన్నారు.

మోటర్ సైకిల్ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

పాలకొల్లు,మేజర్ న్యూస్: దిగమర్రు చించినాడ బైపాస్ రోడ్డు నందు మోటర్ బైకు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు, 27వ తేదీన పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్త ం జాయిన్ చేసామని, మంగళవారం సదరు వ్యక్తి చికిత్సపొందుతూ మృతి చెందాడు, తలకు బలమైన గాయం కావడంతో అధిక రక్తస్రావం అయిందని, మృతుని వయసు 55 సంవత్సరాలు ఉండవచ్చు, తేజ ట్రేడర్స్ సిమెంట్, ఐరన్ షాపు యజమాని కావూరు హరికృష్ణ అనే వ్యక్తి అతివేగంగా మోటార్ బైక్ పై వెళుతూ సదరు వ్యక్తిని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని రూరల్ పోలీసులు తెలిపారు, ఇతని ఆచూకీ తెలిసినవారు ఎవరైనా 9440796669,08814 222 233 నెంబర్ కి ఫోన్ చేసి తెలపాలని రూరల్ ఎస్సై తెలిపారు.

వేసవి శిక్షణలో పర్యావరణంపై అవగాహన

నరసాపురం,మేజర్న్యూస్: ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు సందర్భంగా భూమి దాని ప్రాధాన్యత, పర్యావరణం, మొక్కలు పెంపకం తదితర విషయాలపై బార్క్ శాస్త్రవేత్త రంగనీడి సుబ్బారావు పిల్లలకు అవగాహన కల్పించారు. మంగళవారం జరిగింది ఈ కార్యక్రమంలో పిల్లలు చాలా ఉత్సాహం గా పాల్గొని పోటా పోటీ గా పుస్తకాలు చదివారు.పాముబి ముంగిస కథ. జింక తోడేలు కథలను వివరించి వాటిలో ఉన్న నీతిని వారికి తెలియజేసి కథలు చదవడంతో ఊహ శక్తి పెరుగుతుంది భాష భావవ్యక్తీకరణ కలుగుతుందని తెలిపారు. దేశ నాయకులు, దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వారి కథలు వారి చరిత్రలు లైబ్రరీలో అందరికీ అందుబాటులోఉన్నాయి మీరు చదివి తెలుసుకోవాలని గ్రేడ్ వన్ లైబ్రరీ యన్ కే జే ఎల్ ఎస్ కుమారి తెలిపారు. ఆర్టిస్ట్ తోట శ్రీనివాస్ చిత్రలేఖనంలో బొమ్మలను ఏ విధంగా గీయాలో పిల్లలకు తర్ఫీదు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ఈద ప్రకాశం రిటైర్డ్ ఇన్సూరెన్స్ ఆఫీసర్, సుధీర్ మోహన్ ,సూర్యం బాబు ,శ్రీనివాస్ ,ప్రవీణ్, జీవన్ కుమార్ పిల్లల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సమ్మర్ క్యాంపు జూన్ 7తేదీ వరకు జరుగుతుందని పిల్లలు పాల్గొనవలసిందిగా గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజేఎస్ఎల్ కుమారి తెలిపారు.

ముగిసిన మాసిక మహోత్సవ కార్యక్రమం

భీమడోలు,మేజర్ న్యూస్ : కిశోర బాలికలు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పరిశుభ్రత పాటించటం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ భీమడోలు ప్రాజెక్ట్ అధికారి కె. విజయలక్ష్మి కోరారు . భీమడోలు ప్రాజెక్టు పరిధిలో గుండుగొలను కేంద్రంగా మాసిక మహోత్సవం ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సుకు గుండుగొలను సెక్టార్ సూపర్వైజర్ ఎం.కవిత అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న భీమడోలు ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, మహిళలు బుతుక్రమం పట్ల అపోహలు వీడాలని, నిషేధాలను పాటించవలసిన అవసరం లేదని తెలిపారు. అనంతరం కిశోర్ బాలికలతో గుండుగొలను పురవీధుల్లో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తల రాజమణి, విజయలక్ష్మి, పద్మా కుమారి పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

పెనుమంట్ర,మేజర్ న్యూస్ : నెలమూరు శివారు వంతెన వద్ద మంగళవారం ఉదయం గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి నెలమూరుకు చెందిన నాగరాజు రామరాజు మరణించగా, వేరొక వ్యక్తి పి. పోలవరం గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి షేక్ సత్తార్ తీవ్ర గాయాలు కావడంతో తణుకు హాస్పిటల్ కు తరలించారు ఈ ఇద్దరు వ్యక్తులు నెలమూరు గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు వీరు ఉపాధి నిమిత్తం వేరే గ్రామానికి వెళ్లేటప్పుడు గుర్తు తెలియని వాహనం నెలమూరు కాలువ వంతెన వద్ద మోటార్ సైకిల్ పై వెళుతున్న వీరిని ఢీకొని వెళ్లిపోవడం తో ఈ సంఘటన జరిగింది అని సమాచారం సమాచారం ఇంకా రావలసి ఉంది నేలమూరు సర్పంచ్ కుచ్చర్లపాటి వెంకట పతిరాజు మంగతాయారు బాధితులకు పరంరచించి సానుభూతి తెలిపారు.

కొప్పర్రులో ఎన్టీఆర్ కు నివాళులు

నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రితెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా మండలంలోని కొప్పర్రు గ్రామంలో వివిధ పార్టీల నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు నివాళులర్పించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్టీఆర్ పేదల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. 1986 వరదల అనంతరం రాష్ట్రంలో పేదల కోసం పక్క ఇల్లు నిర్మించడం దేశంలోనే చరిత్రగా నిలిచిందన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు పార్టీలకతీతంగా ఎంతోమందిని ఆకర్షించాయ న్నారు. గ్రామానికి చెందిన ప్రముఖులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మైక్రో అబ్జర్వర్లకు శిక్షణా తరగతులు

నర్సాపురం,మేజర్ న్యూస్ : ఎన్నికల విధుల్లో పాల్గొనే మైక్రోఅబ్సర్వర్లకు రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్డీవో డాక్టర్ ఎం అచ్యుత అంబరీష్ ఆధ్వర్యంలో మంగళవారం శిక్షణా తరగతులు నరసాపురం మున్సిపల్ ఆఫీసులో జరిగాయి. ఈ శిక్షణ తరగతులలో ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమైనది అని, ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ప్రతి అంశాన్ని సునిసితంగా పరిశీలించి నివేదిక అందించాలని ఈవీయంలో పోలైన ఓట్లు ,17 సి లో నమోదైన ఓట్లు వివరాలను పై అధికారులకు అందజేయాలని, టేబుల్కొకరు చొప్పున మైక్రో అబ్జర్వర్ నియమింపబడతారనిఅన్నారు. ఉదయం 6 కి కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని ఉదయం 8గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం తాసిల్దార్ ఎన్ఎస్ఎస్ ప్రసాద్ మొగల్తూరు తాసిల్దార్ బి ఆర్ ఎస్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు ఎన్టీఆర్ - జిల్లా ఇన్చార్జి రామరాజు

నర్సాపురం,మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు కిలో రెండు రూపాయలకు బియ్యం, వృద్ధులకురు 50 పెన్షన్ ఏర్పాటు చేసి పేదల గుండెల్లో మహనీయుడుగా మిగిలారని తెలుగుదేశం పార్టీ జిల్లా ఇన్చార్జి మంతెన రామరాజు అన్నారు. మంగళవారంఎన్టీఆర్ జయంతి సందర్భంగాపట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అప్పట్లోనేపేదల సంక్షేమం కోసంరాష్ట్ర బడ్జెట్ తక్కువగా ఉన్నప్పటికీ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని ఈరోజు పెన్షన్ అందిస్తున్నామని గొప్పగా చెప్పుకుంటున్న వైసీపీ పార్టీ అసలు పెన్షన్ ఎవరు ఏర్పాటు చేశారు అనేదాన్ని గమనించాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు నియోజకవర్గ ఇన్చార్జి పుత్తూరు రామరాజు అధ్యక్షత వహించారు. కేక్ కటింగ్ అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, వాటాడు ఉమామహేశ్వరరావు, సంధి నరసింహారావు, ఎర్రంశెట్టి నాగేశ్వరరావు, మౌలాలి, గుబ్బల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: మండలంలోని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు నూట ఒకటవ జయంతి వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగు ప్రజలు కోసం పార్టీని స్థాపించి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించారన్నారు. ఈ క్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రావిపాడులో ఉద్రిక్తత

- సైనికోద్యోగికి ఇచ్చిన స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు వివాదం

పెంటపాడు,మేజర్ న్యూస్: పెంటపాడు మండలం రావిపాడులో సైనికోద్యోగికి ఇచ్చిన స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామంటూ దళితవర్గాల చర్యతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీన్ని అడ్డుకునేందుకు వెళ్లినసైనిక్ ఉద్యోగి భార్య విజయలక్ష్మిపై దాడి చేశారు. రావిపాడు కు చెందిన పలివెలనాగేష్తాను ఉద్యోగ విరమణ అనంతరం తన స్వగ్రామంలో ఉండేందుకు ప్రభుత్వానికిస్థలంకోసంఅర్జీ పెట్టుకున్నారు. దీంతోగ్రామంలోని మూడు సెంట్లు స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ కేటాయించారు. దీన్ని అడ్డుకునేం దుకు స్థానికంగా ఉన్న వైసీపీకి చెందిన రాజకీయ నేత ఆ స్థలంలో నిర్మాణం చేపట్టకూడదని ఎస్సీ వర్గీలను రెచ్చగొట్టి ప్రభుత్వానికి ఫిర్యాదు లు చేశారు. అయినాసైనికోఉద్యోగి నాగేష్ తనకుప్రభుత్వంఇచ్చినస్థలాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారని,తనకు గ్రామ రాజకీయాలతో సంబంధం లేదనిఉన్నతాధికారులకునివేదించారు.దీంతో అధికారులు నగేష్ కేటాయించినస్థలంలోఇల్లునిర్మాణంచేపట్టుకోవచ్చని అనుమతులు ఇచ్చారు.

హీల్ సంస్థ సేవలు అభినందనీయం

- టెక్సస్ యూనివర్సిటీ న్యూరో సైన్స్ వైద్య విద్యార్థిని సరయు

అగిరిపల్లి,మేజర్ న్యూస్ : వందలాది మంది ఇబ్బందులలో వున్న చిన్నారులకు ఉచిత విద్య, వసతి కల్పించడంతో పాటు, అంధ విద్యార్థులకు సాధారణ విద్య, బ్రెయిలీ లిపి, కంప్యూటర్ విద్య, సంగీత శిక్షణలందిస్తున్న హీల్ సంస్థ సేవలు అభినందనీయమని అమెరికా లోని టెక్సస్ యూనివర్సిటీ (అస్టిన్)లో న్యూరో సైన్స్ వైద్య విద్యార్థిని ఏదల సరయు అన్నారు.

పుట్టుకతో గానీ,ప్రమాదం వలన గానీ అంగవైకల్యం పొందిన దివ్యాంగులకు,కృత్రిమ అవయవాలు అందచేయడం ద్వారా,సమాజంలోని అట్టడుగు స్థాయి పేదలను, స్వయం శక్తి గలవారిగా చేయుటకు కృషి చేస్తున్న గుంటూరు జిల్లా కారంపూడికి చెందిన కేతావత్ రామా నాయక్,కృష్ణా జిల్లా నాగాయలంకకు చెందిన చింతా సురేఖలకు మంగళవారం హీల్ సంస్థ తరపున కృత్రిమ కాళ్ళను నూజివీడు కు చెందిన ప్రముఖ సంఘసేవకులు కలగర నాగభూషణ రావు, డా.సరయు అందచేశారు.ఈ కార్యక్రమంలో హీల్ కార్యదర్శి. తాతినేని లక్ష్మి, సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఋతుక్రమంపై కిషోర బాలికలకు అవగాహన

ముదినేపల్లి,మేజర్ న్యూస్ : కిషోర బాలికలకు ఋతుక్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ఐసీడీఎస్ సూపర్వైజర్ సిహెచ్ ప్రసన్న అవగాహన కార్యక్రమాన్ని సింగరాయపాలెం అంగనవాడి కేంద్రం 3 నందు నిర్వహించారు. ఈసందర్భంగా ఋతుక్రమం సమయంలో అపోహాలు , నిషేధాలపై అవగాహనతో పాటు వారు తీసుకోవలసిన పౌష్టికాహారం వివరించారు. ఐరన్ , ప్రోటీన్ పుష్కలంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. శరీరం ఐరన్ గ్రహించేందుకు విటమిన్ సిఉపయోగపడుతుందన్నారుఈసమయంలో నీటిని ఎక్కువ సేవించాలని కడుపునొప్పి,కడుపుఉబ్బరం తగ్గుతుందన్నారు. ఋతుక్ర మంలో వాడే ఉత్పత్తులు,పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో జి రిబ్కా ,బి.రత్నకుమారి,సముద్రవేణి ,జి పరలక్ష్మి ,ఎఅమ్మాజీ ,ఎఎన్ పద్మావతి ,భవాని, ప్రభావతి,భాగ్యలక్ష్మి,కిషోర బాలికలు పాల్గొన్నారు.

సిమ్లాలో ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

అగిరిపల్లి,నేటిసత్తా న్యూస్ : తెలుగువారి ఆరాధ్య దైవం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రపంచ దేశాల్లో తెలుగువారి కీర్తి పతాకాన్ని ఎగురువేసిన స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలు నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పర్వతనేని గంగాధర్ హిమాచల్ ప్రదేశ్ ముఖ్య పట్నం సిమ్లాలో మంగళవారం ఘనంగా నిర్వహించి,నివాళులర్పించారు.ఈ సందర్భంగా పర్వతనేని గంగాధర్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఏపుణ్య ముహూర్తాన తెలుగుదేశం పార్టీని స్థాపించి, తెలుగువారిని రాజకీయ బానిసత్వం నుంచి విముక్తి కల్పించడం జరిగిందని, రాజకీయాలకు దూరంగా ఉంటూ,ఓటు బ్యాంకుగా పరిగణించబడే ఎన్నో,ఎన్నో కులాలను రాజకీయంగా ప్రోత్సహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ టీడీపి బి సి సెల్ అధ్యక్షులు, తోటపల్లి గ్రామ సర్పంచ్ అరేపల్లి శ్రీనివాసరావు, శోభనపురం గ్రామ సర్పంచ్ నక్కనబోయినవేణు, గోగులంపాడు వాసులు,నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేయోభిలా షులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న వైసిపి ఎంపి అభ్యర్థి గూడూరి

ద్వారకాతిరుమల,మేజర్న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని రాజమండ్రి పార్లమెంట్అభ్యర్థి గూడూరి శ్రీనివాసరావు సతీసమేత ముగా మంగళవారం ఉదయం ఆలయానికి విచ్చేసి స్వామి అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం ముఖ మండపంలో పండితులు వేదఆశీర్వచనాలు పలికి స్వామివారి ప్రసాదాలను అందించారు. అనంతరం కాపు కళ్యాణ మండపంలో పార్టీ నాయకులతో కలిసి 13వ తేదీనజరిగినపోలింగ్ వివరాలనుఅడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోచెలికానిరాజబాబు,చిగురుపల్లి శామ్యూలు,ఎద్దిరెడ్డి నాగేశ్వరరావు, చిలుకూరు సుబ్రహ్మణ్యం, పొనమాల ఉమామహేశ్వరరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్టిఆర్ ఆశయాలు కొనసాగిద్దాం

ఏలూరు,మేజర్ న్యూస్: భూమి ఆకాశం ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ చిరస్థాయిగా ఉంటుందని,ప్రజా క్షేత్రంలో ప్రజలకు నిస్వార్థంగా సేవ చెయ్యటమే టిడిపి సిద్ధాంతం అని,దాన్ని ఆచరించటమే ఆ మహనీయుడికి మనం ఇచ్చే ఘన నివాళి అని దెందులూరు ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్అన్నారు. ఏలూరులోని టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలోమంగళవారం జరిగిన ఎన్టీయార్ 101వ జయంతి వేడుకల్లో ఆయన ప్రసంగించారు. నవరస నటనా సార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా ఏలూరులోని జిల్లా టిడిపి కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఎన్టీయార్ జయంతి వేడుకలు జరిగాయి. ఎన్టీయార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు నియోజకవర్గ ఇంచార్జీ బడేటి చంటి సహా పలువురు టిడిపి నాయకులతో కలిసి కలిసి భారీ కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు నియోజకవర్గం ఇంచార్జీ బడేటి రాధా కృష్ణయ్యా (చంటి) సహా పలువురు టిడిపి జనసేన బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి ఎన్టీఆర్

కలిదిండి,మేజర్ న్యూస్ : నటసార్వభౌమ పద్మశ్రీ నందమూరి తారక రామారావు ఆశయాలను అందరూ ముందుకు తీసుకెళ్లాలని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం 50 మంది వృద్ధ మహిళలకు వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ కూడు గూడు గుడ్డ నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలలలో అధికారంలోకి తీసుకొచ్చి సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అనే స్ఫూర్తితో రాజకీయాలలో పెను మార్పులు తీసుకొచ్చిన ఘనత ఎన్టీ రామారావు దని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం,పంచాయతీ ఉప సర్పంచ్ కోక సుజాత,తిరుమణిపాండురంగారావు, కోపనాతి వెంకటేశ్వర రావు,తిరుమణి గోపాలకృష్ణ,నల్లమోతు వెంకటేశ్వరరావు,తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు,దున్న సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా నిర్వహించిన ఎన్టీఆర్ 101 వ జయంతి.

భీమడోలు,మేజర్న్యూస్ : ఓం దలంలోని పలు గ్రామాలలో టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు 101వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. భీమడోలు లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆ పార్టీ ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి సత్కరించారు. అనంతరం తెలుగు వాడికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు ఎన్టీఆర్ చేసిన కృషి గురించి వివరించారు. కార్యక్రమంలో పలువురు మండల, గ్రామస్థాయి టిడిపి కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

పెనుగొండ,మేజర్ న్యూస్: నటసార్వభౌముడు, తెలుగు ప్రజల అభిమాన నటుడు ,స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 101వ జయంతి వేడుకలను పెనుగొండ తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు ఘనంగా నిర్వహించారు. పీతాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.